TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in







వరంగల్ సంపుటి : 2 సంచిక : 14 మంగళవారం 17 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

అక్టోబర్‌లో అర్హులందరికీ

## రేషన్ కార్డులు

- విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.

2 లో

మీ ఫామ్‌హౌజుల్లో

# జిల్లేళ్లు మొలిపిస్తా



- పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే
- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహన్ని తొలగించే దమ్ముందా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సిఎం రేవంత్ ఫైర్

హైదరాబాద్,సెప్టెంబర్16తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా ఫామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మీడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ

2 లో

40వేల మెగావాట్ల

## గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- 2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల
- గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి




గాంధీనగర్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ,

2 లో

## వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

రంగారెడ్డి,సెప్టెంబర్16తెలంగాణ ముచ్చట్లు : రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో దారుణం జరిగింది. వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి చెందగా..చాలా గొర్రెలు గాయపడ్డాయి. మండల కేంద్రంలో ఎల్లంపల్లి శ్రీశైలం అనే రైతు గత కొన్ని సంవత్సరాల నుంచి గొర్రెల పెంపకంతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే గొర్రెలను మేత కోసం తీసుకెళ్లి తిరిగి వచ్చిన తర్వాత కొట్టంలో ఉంచి ఇంటికి వెళ్లాడు. అయితే రాత్రి సమయంలో కుక్కలు గొర్రెల మందలోకి చొరబడి సుమారు 30 గొర్రెలపై దాడి

2 లో

తెలంగాణ తల్లిని

## అవమానించిన కాంగ్రెస్

- తెలంగాణతో రాజీవ్‌కు ఏం సంబంధం
- విగ్రహం ఏర్పాటుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణకు సంబంధం లేని దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం ఎదుట పెట్టడం సిగ్గుమాలిన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శలు చేశారు.తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహాన్నిపెట్టడం అంటే తెలంగాణ తల్లిని అవమానించడమేనని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ బాసులకు ప్రసన్నం చేసుకోవడానికి.. తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టారని ఆరోపించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడే సచివాలయం ఎదుట తెలంగాణ

2 లో

## ట్యాంక్‌బండ్ పరిసరాల్లో నిమజ్జన జోష్

అత్యవసర వైద్యం కోసం
మెడికల్ క్యాంపుల ఏర్పాటు



హైదరాబాద్,సెప్టెంబర్16 : జంటనగరాల్లో గణేశ్ నిమజ్జన జోష్ కనిపిస్తోంది. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది. లంబోదరుడి నిమజ్జనం సందర్భంగా జంటనగరాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యవసర వైద్య చికిత్స అవసరమున్నవారికి అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర

2 లో

## మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్



కరీంనగర్, సెప్టెంబర్16తెలంగాణ ముచ్చట్లు : మజ్లిస్‌కు భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనను జరపడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. కెసిఆర్ తరహాలోనే రేంవత్ ప్రభుత్వం సాగుతోందన్నారు. తెలంగాణ ఉద్యమం అంటే మజ్లిస్‌కు వ్యతిరేకమా అని అన్నారు. అసలు రజాకార్ల పార్టీయే మజ్లిస్ అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండిసంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణెళిష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.. హిందువుల పండుగులకే ఆంక్షలు, బంధనలు ఎందుకు అని ప్రశ్నించారు. సెప్టెంబరు 17వ తేదీన నరేంద్ర మోడి పుట్టినరోజు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలలో జరుపుకోవాలన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవం.. తెలంగాణకి స్వాతంత్య్రం వచ్చినరోజు అన్నారు. రజాకార్ల అరచకాలని మనం ఎప్పుడూ మరిచిపోలేం.. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపడం లేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భయపడి సెప్టెంబర్ 17ని జరపడం లేదన్నారు. వీరుల బలిదానాలని, త్యాగాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ మరిచిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇక, అసదుద్దీన్ ఓవైసీ పేదల గొంతుక ఎలా అవుతాడని రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎవరికి సేవ చేసాడు, ఓవైసీ కాలేజీని హైడ్రా ఎప్పుడు కూల్చుతుంది అని అడిగారు. ఎవరూ అధికారంలో ఉంటే వారి సంకలోకి వచ్చి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం.. మేమంతా సర్దార్ పటేల్ వారసులం.. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆగష్టు 15 లాగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని ఆయన అన్నారు. మొన్నటిదాక హైడ్రా లొల్లి, ఇప్పుడు విగ్రహాల లొల్లి.. ఆరు గ్యారంటీల అమలు నుంచి దృష్టి మరల్చడానికే ఈ విగ్రహాల లొల్లి అని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసు బీఆర్ఎస్ చేతిలో ఉంది.. ఫోన్ ట్యాపింగ్ కేసు కాంగ్రెస్ చేతిలో ఉంది.. అందుకే లోపాయకారి ఒప్పందం చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలన దినోత్సవం అంటే ఒప్పుకోం.. తెలంగాణ విమోచన దినోత్సవం అనడానికి కాంగ్రెస్ కి భయమెందుకు అని బండి సంజయ్ మండిపడ్డారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక


మంగళవారం 17 -09- 2024

వరంగల్



# సంపాదకీయం

## ఆనాటి 'మండుతున్న తరా'నికి అంకితమిచ్చాను!





వ్య క్తిగతంగా నా మొదటి కవితా సంపుటి 'మండు తున్న తరం' 1972 అక్టోబర్‌లో వెలువడింది. అంతకుపూర్వమే 1965–68 మధ్య 'దిగంబరకవులు' మూడు సంకలనాల్లోని ఆరుగురు కవులలో ఒకడిగా నా కవితలున్నాయి. వాటిని మినహాయించి, నేను 1969–1972లో రాసిన కవితల్లోంచి ఏరి 24 కవితలను 'మండుతున్న తరం'లో చేర్చాను. ఈ కవితలన్నీ వివిధ పత్రికల్లో ఆ కాలంలో వెలుగు చూసినవే! అసలు 1960 నుంచి 1965 వరకు కె. యాదవరెడ్డిగా రాసిన కవితలన్నీ ఒక సంపుటిగా ఆనాడే రావలసింది. వచన కవితోద్యమ రోజులవి. స్వంత ఖర్చుతో ఎవరికి వారు పుస్తకం వేసుకోవలసిందే తప్ప పబ్లిషర్స్ లేరు. నేను ఆర్థికంగా వెలుసుబాటు లేనందువల్ల, వడ్డీకి అప్పు చేసి పుస్తకం అచ్చు వేయించాలనే ధైర్యం లేక ప్రచురించలేదు. 1970లో విరసం ఆవిర్భావం తర్వాత, సంస్థాగత నిమగ్నత వల్ల 1972 దాకా ఆగవలసి వచ్చింది. ఆనాడు అందరి మిత్రులు 'నవయుగ పబ్లిషర్స్' సాంబశివరావు గారు ప్రచురణ పరంగా ఆదరించారు. తెనాలి లోని భారతీప్రెస్‌లో నా 'మండు తున్న తరం' తోపాటు, జ్వాలాముఖి, సి.యస్. రావు రచనలను కూడా ముద్రించారు. 60 పేజీలలో 24 కవితలతో చిత్రకారుడు చంద్ర వేసిన ముఖచిత్రంతో, రెండు రూపాయల వెలతో 1972లో వెలువడింది.నేను 'విరసం' సంస్థాపక సభ్యుడిగా తర్వాత కార్యదర్శిగావున్న రోజులవి. ఈ మొదటి సంపుటిని– "ఈ దేశంలో రాజుకొన్న/ శ్రామిక విప్లవం కోసం/ మహత్తరమైన మార్పు కోసం/ మండిన – మండుతున్న/ ఈనాటి తరం కోసం'' అని అంకితమిచ్చాను. ఈ సంపుటిలోని 'భయం' కవిత వివిధ భాషల్లోకి అనువాదమై ప్రశంసలు పొందింది. 'రక్తాన్ని చిందించిన కత్తి' ఏడు పేజీల దీర్ఘ కవిత– ఇది ఇతివృత్తంతో కూడినది. 'కంటి లోంచి జారిపోతున్న జెర్రిపోతు' కవిత ఆనాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందర్భంగా విమర్శనాత్మకంగా రాసిన ఖండిక. ఇక ఈ సంపుటిపై వచ్చిన సమీక్షల్లో వీక్లీలో ఇంద్రగంటి శ్రీకాంతశర్మ గారి సమీక్ష పేర్కొనదగినది. ఈ పుస్తకానికి 'ఈ కవిత్వం ఎందుకు' అని నేనే ముందు మాట రాసి ఆనాటి పరిస్థితులను వివరించాను. 1969–70లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం దారి తప్పి, యువకుల త్యాగాలతో కొందరు నాయకులు గద్దెనెక్కారని ఎండగట్టాను. విప్లవ యువతను మండుతున్న తరంగా భావించి, విప్లవ కవితా ఝంఝ విస్తృతంగా వీస్తూనే ఉంటుందని "సమాజం లోంచి ప్రతిధ్వనించి తిరిగి సమాజం లోకి– శాస్త్రీయ మార్క్సిస్టు దర్శనం దిక్కు చూపించగా ఆనాటి యువతరం తిరుగుబాటు, నక్సల్బరీ – శ్రీకాకుళ పోరాటాల ఊపునిచ్చి ముందుకు తోశాయి" అని కవితల నేపథ్యాన్ని స్పష్టం చేశాను.

# ప్రజా పాలన దినోత్సవంపై అభ్యంతరం



సెప్టెంబర్ 17 న ఆధికారికంగా విమోచన వేడుకల కోసం బిజెపి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసింది. 1998 నుంచే ఇందుకు ఉద్యమాలు చేశాం, ప్రజలను చైతన్యపరిచి, మరుగున పడేసిన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి తెలంగాణ విమోచన యాత్రలు చేసాం. అమరవీరుల చరిత్రను వెలికితీసాం. చరిత్రాత్మక ప్రాంతాలను సందర్శించాం. అమరధామాలు నిర్మించాం. 2022 లో తొలిసారి కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు నిర్వహించుకున్నాం. సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ విమోచన దినోత్సవం' అనేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ జంకుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం 'జాతీయ సమైక్యతా దినం' అంటే ఇప్పటి రేవంత్ సర్కారేమో 'ప్రజా పాలన దినోత్సవం' అంటోంది. 'విమోచన' అనడానికి మీకున్న అభ్యంతరాలు ఏమిటి? హైదరాబాద్ పాతబస్తీ కే పరిమితమైన మజ్లిస్ పార్టీ, దాని అధినేతలు ఓవైసీలకు అంతలా ఎందుకు భయపడుతున్నారు? వారిని ప్రసన్నం చేసుకునేందుకు చరిత్రనే వక్రీకరిస్తారా ? నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు ఇప్పటి తరానికి, భవిష్యత్ తరానికి తెలవద్దా? రైతులు, కూలీలు, సబ్బండ వర్ణాలు ఏకమై కత్తులు, గొడ్డళ్లు, వడిసెలు, బరిసెలు, బర్మారు తుపాకులు, రోకలిబండలు ఇత్యాది ఆయుధాలతో ప్రాణానికి తెగించి పోపోరాడిన చరిత్రను ఇప్పటి తరానికి తెలియకుండా ఎందుకు తొక్కిపెడుతున్నారు? హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలని ఏడవ నిజాం ప్రయత్నించలేదా? కుదరని పక్షంలో పాకిస్థాన్ తో నైనా కలవాలని భావించలేదా? కరడుకట్టిన మతోన్మాది ఖాశిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లకు ఆయుధాలు ఇచ్చి హిందువులపైకి ఉసిగొల్పిన నిజం దుష్ట చరిత్రను మరచిపోయారా? మనుషులను వరసలో నిలబెట్టి తుపాకీతో కాల్చి చంపడాలు, చెట్టుకు కట్టి సామూహికంగా ఉరితీయడాలు, సజీవ దహనాలు, మహిళలను నగ్నంగా బతుకమ్మలు ఆడించడాలు, హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు, దోపిడీలు, దొమ్మీలు... ఇవన్నీ రజాకార్ల అకృత్యాలు కావా? 'మా నిజాం రాజు తరతరాల బూజు..' అని దాశరథి ఈసడించడంలో నిజం లేదూ? – 'గోల్కొండ ఖిలా కింద నీ ఘోరి గడ్డం కొడుకో నైజాము సర్కరోడా ' అన్న పాట అబద్ధమా? "రాజు పేరిట ఆరాజకమునకు జరిగిన పూజలు చాలింక – రక్కసితనముకు పిశాచవృత్తికి దొరికిన రక్షణ చాలింక అని కాళోజీ గర్జించింది. నిజాంకు వ్యతిరేకంగా కాదా? మరి ఎందుకు వాస్తవాన్ని అంగీకరించేందుకు నిరాకరిస్తున్నారు? దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్, కొమురం భీం వంటి వారి పోరాటాలు ఈ తరం మరచిపోవాలా.? కొందరు విద్రోహ దినం అంటున్నారు! ప్రజలను రాచి రంపాన పెట్టిన నిజాంను ఓడించడం విద్రోహమా? ఇది విలీనం కాదు, విద్రోహం కాదు.. ముమ్మాటికి విమోచనే. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ సెప్టెంబర్ 17 ను విమోచన దినోత్సవంగా నిర్వహిస్తే సంతోషమే. ఇది బిజెపి విజయం, తెలంగాణ ప్రజల విజయం. హైదరాబాద్ సంస్థానంలో భాగమై ఇప్పుడు కర్ణాటక, మహారాష్ట్రలో విలీనమైన జిల్లాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఇక్కడ మాత్రం అధికారిక భాగ్యం లేదు. దీనికి కారణం ఓటు బ్యాంకు, సంతుష్టీకరణ రాజకీయాలు, ఓవైసీకి భయపడడం. సెప్టెంబర్ 17 న అధికారికంగా విమోచన వేడుకల కోసం బిజెపి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసింది. 1998 నుంచే ఇందుకు ఉద్యమాలు చేశాం. ప్రజలను చైతన్యపరిచి, మరుగున పడేసిన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి తెలంగాణ విమోచన యాత్రలు చేసాం. అమరవీరుల చరిత్రను వెలికితీసాం. చరిత్రాత్మక ప్రాంతాలను సందర్శించాం. అమరధామాలు నిర్మించాం. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు విస్మరించారు. ఉపేక్షించారు. తెలంగాణ తెచ్చుకున్నాకయినా అధికారిక వేడుకలు నిర్వహించుకుందామంటే అప్పటి సీఎం కేసీఆర్ నిరాకరించారు.. అదే కేసీఆర్. ఉద్యమ సమయంలో 'విమోచన దినోత్సవం' ఎందుకు నిర్వహించరని నాటి ఉమ్మడి రాష్ట్ర పాలకులను నిలదీశారు. స్వయంగా ఆయనే సీఎం అయినా, మజ్లిస్ కు భయపడి సెప్టెంబర్ 17 ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించలేదు.. అధికారిక వేడుకల కోసం 'తెలంగాణ విమోచన యాత్ర' పేరిట నేను స్వయంగా తెలంగాణవ్యాప్తంగా తిరిగి, ఉద్యమాల్లో పాల్గొన్నాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకున్నా సరే, మేం అధికారిక వేడుకలు నిర్వహిస్తామని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. 2022 లో తొలిసారి కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు నిర్వహించుకున్నాం. ఈ కార్యక్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పాల్గొని జాతీయ జెండా ఎగరేశారు. అమరవీరులను స్మరించుకున్నారు. వారి త్యాగాలను కీర్తించారు. దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థానం పాలకుడు నిజాం నవాబు. ఈ ప్రాంతాన్ని స్వతంత్ర ఇస్లామిక్ దేశంగా, లేకుంటే పాకిస్థాన్ తో కలవాలని భావించారు.. దీనికితోడు నియంతృత్వ నిజాం పాలనలో రజకార్ల దారుణాలు, అరాచకాలు, ఆకృత్యాలకు ఇక్కడి ప్రజలు నలిగిపోతూ ఉండడంపై నాటి హెూంమంత్రి సర్దార్ పటేల్ కలత చెందారు.. మంచిమాటలతో నిజాంను దారికి తెచ్చేందుకు ప్రయత్నించారు. నిజాం ససేమిరా అనడంతో 'ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ కు శ్రీకారం చుట్టారు.. జె.ఎన్.చౌదరి నేతృత్వంలో భారత సైనికులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగడంతో నిజాం సైన్యం, రజాకార్లు తోకముడిచారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలవడం పటేల్ పాత్ర గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. మేమే సాయుధ పోరాటం చేశామని కమ్యూనిస్టులు గొప్పలు చెప్పుకుంటారు. కానీ, ప్రజలు ఎవరికి వారు స్వచ్ఛందంగా అందుబాటులో ఉన్న పనిముట్లనే ఆయుధాలుగా చేసుకొని నిజాం, రజాకార్లపై పోరాడారు. ప్రజల స్వచ్ఛంద పోరాటాన్ని కమ్యూనిస్టుల హైజాక్ చేశారు. కమ్యూనిస్టులు నిజంగానే నిజాంకు వ్యతిరేకంగా పోరాడితే నిజాం లొంగిపోయాక కూడా భారత బలగాలతో ఎందుకు పోరాడారు.? అంటే వారి పోరాటం నిజాంకు వ్యతిరేకంగా కాదు, నిజాం నుంచి స్వాధీనం చేసుకొని రష్యాకు అనుబంధంగా ఇక్కడ స్వతంత్ర కమ్యూనిస్టు రాజ్యం స్థాపించాలనేది వారి కుట్ర. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం అనేది వారి ఉద్దేశ్యం కానేకాదు. నిజాం లొంగిపోయాక భారత సైన్యాలతో పోరాటం చేయడం చరిత్రాత్మక తప్పిదంగా ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణ రెడ్డి అభివర్ణించడం వాస్తవం కాదా.? ఇప్పుడు నిజాంకు వ్యతిరేకంగా పోరాడినట్టు చెప్పుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. ఇప్పుడు మూడోసారి.. అదీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మరోసారి కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనుంది... సెప్టెంబర్ 17 న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తోంది. 2022 లో మోదీ సర్కార్ ముందుకు వచ్చేసరికి గత్యంతరం లేని పరిస్థితుల్లో కేసీఆర్ అధికారిక వేడుకలకు సిద్ధమయ్యారు. అప్పుడు కూడా విమోచన అనకుండా 'జాతీయ సమైక్యతా దినం' అంటూ తప్పుదోవ పట్టించారు... ఇప్పుడు రేవంత్ ప్రజాపాలన దినోత్సవం అంటున్నారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్.. ఈ మూడు పార్టీలు ఒక్కటే, బిజెపి ఒక్కటే తెలంగాణ ప్రజల తరపున పోరాడుతోంది.

# 'ఆమె' జయించిన అడవి




'ఆమె అడవిని జయించింది' అన్న గీతాంజలి గారి నవల పేరు వినగానే వెంటనే స్ఫురించేది కేశవరెడ్డి గారి 'అతడు అడవిని జయించాడు' నవల. పురుషాధిక్య సమాజాల్లో 'అతడు' జయించడం ఉంటుంది గానీ, 'ఆమె' జయించటం ఉంటుందా? గీతాంజలి 'ఆమె అడవిని జయించింది' నవల శీర్షికలో 'అడవి' అంటే%–% విశృంఖలతకూ, బంధనాలకూ, చీకటికీ, అజ్ఞానానికీ, కట్టుబాట్లకూ, యథాతథ స్థితికీ, అమాయకత్వానికి అర్థంపర్థంలేని ప్రేమలకూ, మోహాలకూ ప్రతీక. అడవిని జయించడం అంటే, వెలుగుని కనుక్కోవడం. సమాజ దాష్టీకాల్ని మార్క్సిస్ట్ జ్ఞానంతో నిలవరించడం నేర్చుకున్న జానకి కథను రంగనాయకమ్మ 'జానకి విముక్తి' నవలలో చెప్పిన తర్వాత, కళా గీత 'వెనుదిరగని వెన్నెల' నవలలో స్త్రీ భావోద్వేగాలనీ, సమస్యల్నీ చిత్రిస్తూ, పరిష్కారాల దిశగా ప్రయత్నం చేసిన తర్వాత, అదేకోవలో గీతాంజలి 'ఆమె అడవిని జయించింది' నవల స్త్రీ భావోద్వేగాల్ని బలంగా ప్రతిఫలిస్తుంది.ˆంధ్య వైద్య విద్యార్థినిగా చంద్రంతో రిలేషన్‌లో ఉంటూ ప్రేమా మోహాల్లో మునిగి తేలుతూ ఒక బిడ్డని కనడం, సిద్ధార్థ అనే కొలీగ్‌తో మోహంలో పడటం, ఎలానో బయటపడటం, అత్త మామల, తల్లిదండ్రుల ఫ్యూడల్ ఆచార వ్యవహారాల్ని నిరసిస్తూ బలహీనవర్గ స్త్రీ సామాజికంగా, కుల పరంగా, ఆరోగ్యపరంగా ఎదుర్కొనే ఆరళ్ళకు పరిష్కార మార్గాన్ని అన్వేషించడం... ఇలా ఆమె అడవి నుంచి వెలికి రావడం స్థూలంగా ఈ నవల కథాంశం. కథనం ఉత్తర తెలంగాణ యాసలో సమ్మోహనంగా సాగుతుంది. ఒక్కోసారి చైతన్య స్రవంతి టెక్నిక్‌ని వాడతారు రచయిత్రి. సంధ్యలో కాంట్రాడిక్టరీ ఎలిమెంట్స్‌ను సహజంగా చిత్రీకరించారు గీతాంజలి. ఎక్కడా మాస్కులుండవు, ముసుగులుండవు! సంధ్య, చంద్రం, సిద్ధార్థ%–% ఈ పాత్రలు కళ్ళ ముందు కనపడే వ్యక్తుల ప్రతీకలు. రియల్ లైఫ్ వ్యక్తిత్వాలు. స్త్రీ మాంసాన్ని సౌందర్యారాధన పేరుతో కళ్ళతోనే కబళించే తన భర్త చంద్రాన్ని ఒకవైపు చీదరించుకుంటూనే, అవే ఎంగిలి చూపులు తనని తడుముతుంటే సంధ్య దాన్ని రొమాన్స్‌గా ఫీలవడంలోని నేలబారు భావాల్ని వెరపు లేకుండా చిత్రిస్తారు రచయిత్రి. సంధ్య ఒకపక్క భర్త చంద్రం గుండెలపై సేదతీరుతుంది, మరోపక్క మూడేళ్ల నుంచీ "నువ్వు కావాలి"– అంటూ వెంటాడే సిద్ధార్థ "అనురాగ వర్షంలో తడిచి"పోతుంది, గుండె కరిగి అతని వైపు ప్రవహిస్తుందేమోనని "వణికి" పోతుంది. ఇలా సంధ్యలోని మీనెస్ట్ కోణాన్నీ, అంతకంటే దిగజారి "నీకు ఇష్టమైతే అతనితో వెళ్ళు, కానీ ఇలా దుఃఖించకు" అంటూ ఓదార్చే చీపెస్ట్ చంద్రం టే?స్టనూ నిర్భయంగా వెల్లడిస్తారు రచయిత్రి ఇంత అమాయకంగా, ఇంత రొమాంటిక్‌గా, ప్రేమలకూ మోహాలకూ మొహం వాచిపోయినట్లు ఉండే సంధ్య క్రమంగా మహిళా సమస్యల పట్ల అవగాహన పెంచుకుంటుంది. తర్వాత ఆ అవగాహనతో, "చదువుకుంటూ, తింటో, తిరుగుతో, బట్ట కడుతో, చంద్రంతో సుఖపడుతో, పిల్లల్ని కంటో, వాళ్ళ జంజాటంలో పడి నలిగి, పిగిలి, రంగు మాసి, వ్యక్తిత్వం మారి, జీర్ణ వస్త్రంలా మిగలకుండా," కొత్తిమీర మొక్కంతైనా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో, స్త్రీ సమస్యలపై పోరాడే 'మానవి' సంస్థ తలుపు తడుతుంది. అక్కడి చర్చలకు మొహమెత్తి, తేజస్విని అందించిన చైతన్యంతో స్త్రీ విమోచన దిశగా అడుగులు వేస్తుంది. ప్రేమలూ, మోహాలూ, బాంధవ్యాల కీకారణ్యంలో అల్లుకుపోయిన తీగ వలల్ని ఛేదించుకొని, అజ్ఞానపు చీకటి పొరలని చీల్చుకొని, కుళ్ళిన సమాజానికి స్కాల్పెల్ సరిపోదనీ, 'మానవి' సంస్థ లాంటి బిహేవియరల్ థెరపీలు కూడా చాలవనీ అర్థం చేసుకుని, చివరకు విమోచన మార్గాన్ని ఎంచుకున్న సంధ్య... అడవిని జయిస్తుంది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# యువతను చెడు నుండి మంచి వైపు మల్లెలా చూడాలి

**– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 16 : యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇవాళ తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండల నాయకులు, పోలీసు లతో మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన పై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతను చెడు నుండి మంచి వైపు మల్లెలా చూడాలని నాయకులకు పోలీసులకు సూచించారు. నియోజకవర్గాన్ని గంజాయి డ్రగ్స్ రహిత, బెల్ట్ షాపుల నిర్మూలన నియోజక వర్గంగా తీర్చిదిద్దడం కోసం పనిచేయాలన్నారు.గంజాయి, బెల్టు షాపు ల నిర్మూలనపై రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, ఈ రిజిస్టర్ లో ఏ ఏ గ్రామాలలో ఎంతమంది తాగుడుకు బానిసయ్యారు. ఎంతమంది యువత గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడ్డారు అనే వివరాలు పొందుపరచాలని పోలీసులకు సూచించారు. ఈ రిజిస్టర్ మెయింటెనెన్స్ వల్ల గంజాయికి, డ్రగ్స్ కి, మద్యానికి బానిసలుగా మారిన వాళ్ళని కౌన్సిలింగ్ ద్వారా ఆ మత్తు నుండి బయటపడేసే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజక వర్గాన్ని గంజాయి డ్రగ్స్ రహిత, బెల్ట్ షాపుల నిర్మూలన నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం సరికొత్త ఆలోచనలతో కార్యాచరణ రూపొందించామన్నారు. ఆ కార్యాచరణ ప్రకారం నాయకులు పోలీసులు పనిచేయాలన్నారు. ఎక్సైజ్ అధికా రుల సమీక్ష సమావేశంలో నల్గొండ ఎక్సైజ్ సూపర్డెంట్ సంతోష్, చండూరు సీఐ కరుణ నాయక్, నాంపల్లి సీఐ సైదులు, చండూర్ ఎక్సైజ్ అధికారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 16 : వెనిగండ్ల గ్రామంలో మాజీ మంత్రి శ్రీ కుందూరు జానా రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి సహకారంతో వచ్చిన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని వెనిగండ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పోలే రవి అన్నారు గ్రామంలోని పలువురి లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదే సుధాకర్ గ్రామ సీనియర్ నాయకులు చల్ల తిరుమల యాదవ్ తంగిరాల కృష్ణయ్య యూత్ అధ్యక్షులు ఆడెపు విక్రం చింతమల్ల సాంబయ్య ముదిగండ్ల విజయ్ కొరపిడత పురుషోత్తం చేగొండి సైదులు కొరపి డత రామకోటి మారపెల్లి నరేందర్ కురుపాటి నాగయ్య గండమల్ల శ్రీను పొదిల కోటేష్ ముదిగండ్ల శివ వుర శంకర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# గెట్ వెల్ సూన్ రేవంత్ రెడ్డి

**– తెలంగాణ భవన్ ప్రెస్ మీట్ లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే**



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 : కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ భవన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకు ఒకలాగా ప్రవర్తిస్తు న్నాడని సస్య శ్యామలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 9 నెలల కాంగ్రెస్ పాలనలో 9 సంవత్సరాల వెనక్కి తీసుకు వెళ్లారని ప్రగతి పథంలో ఉండాల్సిన తెలంగాణను గాలికి వదిలేసి పనికిరాని మాటలతో చేష్టలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందిందని ప్రజలకు ఉపయోగ పడే అభివృద్ధి పథకాలను పక్కనపెట్టి ప్రశ్నిస్తున్న తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉండి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ మీరు తెలంగాణ రాష్ట్రానికి చిన్న వయసులోనే ముఖ్యమంత్రి హోదాను పొందారు మీరు అన్న మీ పదవి అన్న మాకు చాలా గౌరవం మీరు త్వరగా కోలుకొని తెలంగాణ ప్రజలకు జనరంజకమైన పరిపాలన చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు

# వయోవృద్ధుల కేసులపై తీర్పులు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 : వయోవృద్ధులను కొడుకులు,కోడళ్ల వేధింపులు,నిరాదరణకు గురిచేస్తున్న కేసుల్లో జిల్లాలో కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యం లో వయోవృద్ధుల సంరక్షణ చట్టము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధుసూదన్ వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఇచ్చిన తీర్పులను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల డివిజన్ పరిధి లోని వెల్కటూర్ మండలం పాశిగామ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు అత్తె మల్లయ్య, రాజవ్వ లను నిరాదరిస్తున్న కుమారుడు వెంకటయ్య ప్రతి నెలా రూ.6 వేలు ఇస్తూ పోషణ,వైద్య ఖర్చులు సంరక్షణ చూసుకోవాలని,తల్లిదండ్రుల నుంచి గిఫ్ట్ డీడ్ చేసుకున్న 4 ఎకరాల భూమి నుంచి ఒక ఎకరం తండ్రి పేరిట తిరిగి పట్టా చేయించాలని ఆర్డీవో తీర్పునిచ్చారు.జగిత్యాల డివిజన్ రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన దడిగొప్పుల రాములు,నర్సవ్వ అనే వృద్ధ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న తిరుపతి ప్రతి నెలా రూ.6 వేలు తల్లిదండ్రుల జీవితాంతం వరకు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తూ పోషణ సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని, ఆదేశాలు అతిక్రమిస్తే జైలు శిక్షకు గురవుతారని ఈ కేసుల్లో ఆర్డీవో విచారణ జరిపి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ఛాప్టర్ -2 సెక్షన్ 9(1)(2) ప్రకారం తీర్పుల నిచ్చారు. కాగా సోమవారం జగిత్యాల పట్టణానికి చెందిన వేముల లీలావతి తన ఇద్దరు కుమా రులు ,కోడళ్లు వేధింపులకు గురిచేస్తు నిరాదరిస్తున్నారని, వారి నుంచి ప్రతి నెల పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ద్వారా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సంబం ధించిన వారికి ఆర్డీవో నోటీసులు జారీచేశారు. ఈ కేసుల విచారణలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్,తెలంగాణ అల్ సీని యర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత రెడ్డి ,వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం,జగిత్యాల డివిజన్ ట్రిబ్యునల్ సెక్షన్ సహాయకులు పద్మజ,ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య, జగిత్యాల డివిజన్ పరిధిలోని వివిధ మండలాల వృద్ధులైన నిరాదరణ కేసులకు సంబంధించిన తల్లిదండ్రులు, కొడుకులు,కోడళు ్ళ, కూతుర్లు పాల్గొన్నారు.



# రెండు వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారి ఆరు లైన్లుగా విస్తరణ

**– మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 16 : హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించినట్లు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి పేర్కొన్నారు. నల్గొండలో గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. ముఖ్యంగా 2000 కోట్ల రూపాయలతో హైదరాబాద్- విజయ వాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి గడ్కరితో శంకుస్థాపన చేయించనున్నామని, 450 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల వంటి పనులు జరుగుతున్నాయని అన్నారు.పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10 తాగు నీటి ట్యాంకులు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5 తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని, త్వరలోనే పనులు పూర్తయితాయని చెప్పారు. 2 సంవత్సరాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు, సిసి రోడ్లను పూర్తి చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు హౌసింగ్ బోర్డ్ కి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, మరో 25 ఎకరాలలో 80 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వనులు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ ద్వారా పేషెంట్లకు బ్రెడ్ పంపిణి



నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 16 : నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో అమీర్ అలి ఫౌండేషన్ ద్వారా పేషెంట్లకు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం మిలాద్ ఉన్ నబి రోజున మహమ్మద్ ప్రవక్త త్యాగం భోధన దాతృత్వం గురించి స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో అందరు నడవా లని శక్తివంతమైన మోటివేటర్ గా ఆయన సేవలని కొన సాగిస్తూ నిరాశ్రయులైన వృద్ధులకు ఆనారోగ్యంతో భాదప డుతున్న కుటుంబాలకి చేయూత ఇస్తున్న అమీర్అలీ ఫౌండేషన్ సేవలు ఆదర్శం అన్నారు అనుముల మండలం మధారిగూడేం గ్రామానికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్ అలీ తనవంతు భాద్యత గా సమాజసేవలో పాల్గొంటూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం మిలాద్ ఉన్నబి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి లో పేషెంట్స్ కి బ్రెడ్ పండ్లపంపిణి కార్యక్రమం నిర్వహించడం ఆనారోగ్యంతో భాదపడుతున్న ఒక కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం అమీర్అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలీ మాట్లా దుతూ, మానవసేవే మాధవసేవ ఏమతం చేప్పినా పేదవారి ఆకలి నిరాశ్రయులైన వారిపట్ల జాలి కరుణ తో ఉండాలని చెబుతుంది మన పూర్వంవచ్చిన ప్రవక్తలు చూపిన ప్రార్థన దయాగుణం క్షమగుణం ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు ఈ కార్యక్రమములో తనవంతు సాయం అందించిన యం డి బాబుద్దీన్,మరియు నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యొక్క కుమారుడు షేక్ అర్మాన్ మాలిక్, షేక్ మహబూబ్ అలి,సయ్యద్ వలి,ఖాజా మైనుద్దీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

**– కలెక్టర్, జిల్లా ఎస్పీ**



నల్గొండ ప్రతినిధి ఎప్టెంబర్ 16 : హాలియా ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. సోమవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి అనుముల మండలం హాలియా 14వ మైలు రాయి వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం సందర్భంగా తొక్కిసలాట లేకుండా, అలాగే నీళ్లలో ప్రమాదం జరగకుండా అధికారులు ఏర్పాటు చేసిన వారు మాత్రమే విగ్రహాలు నిమజ్జనం చేసేలా చూడాలని, ఇతరులను నీటిలోకి దింపవద్దని సూచించారు. అంతేకాకుండా నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని, క్రమ పద్ధతిలో విగ్రహాలను నిమజ్జనం చేయాలని, క్రేన్లు, స్విమ్మర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట హాలియా తహసిల్దార్ జయ శ్రీ ఉన్నారు. హాలియా ఎస్సై సతీష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన ఎస్టీటీ రాష్ట్ర శాఖ

**– ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం వినతి**



కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 : సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ బాధ్యులు సోమవారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్జిటి రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం ఎస్జీటీల కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటీ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు కరివేద మహి పాల్ రెడ్డి ,అరికెల వెంకటేశం వ్యవస్థాపక అధ్యక్షులు మధుసూదనరావు ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాం శ్రీనివాస్ , ప్రవీణ్ , శ్రీధర్ రెడ్డి , శాంతి కిరణ్ , శశిధర్ లతోపాటు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు విజేందర్ రెడ్డి , శేఖర్ మండల భాద్యులు తదితరులు పాల్గొన్నారు .

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

**– సేవా కార్యక్రమాలు చేపట్టడంలో రోటరీ క్లబ్ కు ఓ ప్రత్యేకత**

**– కేంద్రమంత్రి బండి సంజయ్**




కరీంనగర్ ప్రతినిధి ఎప్టెంబర్ 16 : రోటరీ క్లబ్ కరీంనగర్ చేస్తున్న సేవలు అభినందనీయని, సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ కు ప్రత్యేకత ఉందని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్య దర్శి ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రోటరీ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నిర్వహించిన తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కరీంనగర్ , రోటరీ క్లబ్ మొయినాబాద్ సహకారంతో పది తోపుడు బండ్లను వీధి వ్యాపారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా సోమవారం వీధి వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వీధి వ్యాపారులతో మాట్లాడారు. రోజువారి ఆదాయం ఎలా ఉంటుంది, మీ కుటుంబ పోషణ సరిపో తుందా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందించిన తోపుడు బండిని కుటుంబ పోషణకు ఉపయో గించుకోవాలని సూచించారు. అలాగే ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని ఇంజనీర్ లు జీవి కిషన్, పవన్ కృష్ణ, కిరణ్ కుమార్, అరవింద్, రామేందర్, రాజశేఖర్ లను కేంద్రమంత్రి బండి సంజయ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కె. ఆనంద్, రోటరీ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు జి. వెంకట కిషన్, కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీటీ రామారావు, రామ్ మోహన్ రావు, ఆనంద్ కుమార్, పసుల తిరుపతి, ప్రభాకర్ రావు, చందర్ లక్ష్మీనారాయణ ,ఆంజనేయులు ,రాజేందర్, తిరుపతి, రోటరీ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనోత్సవంలో మంచినీరు పంపిణీ

**– ప్రారంభించిన డిఎస్పి ఉమామహేశ్వరరావు సిఐ నిరంజన్ రెడ్డి**




జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 : వినాయకుని నిమజ్జనోత్సవంలో పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ హ్యాండ్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నా రు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గణనాథుల విగ్రహాలను ఊరేగించగా శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు ఫ్రెండ్స్ హాండ్స్ సొసైటీ సభ్యులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మంచి నీటిని పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు భక్తులకు ఉచితంగా మంచి నీటిని పంపిణీ చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా హిందూ సోదరులకు చల్లటి మంచినీళ్లను ఉచితంగా సోదర భావంతో పంపిణీ చేసి గంగా జమున తహసీబ్ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే పదాలతో మరోసారి కులాలు, మతాలు వేరైనా తామంతా భారతీయులమని నిరూపించారు. పట్టణంలో మత సామరస్యాన్ని మరింత ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టిన ఫ్రెండ్స్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులను డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# నిఘా నీడలో గణేష్ నిమజ్జనోత్సవం

**– జిల్లాలో ప్రశాంతంగా జరిగిన గణేష్ నిమజ్జనం**

**– నిమజ్జన సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ**

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 : జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పోలిస్ వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 గంటలు పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నా మన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీల పై దృష్టి సారించామని,ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీలు ఉమామహేశ్వర రావు, రఘు చందర్ ,రవీంద్ర కుమార్, రంగా రెడ్డి, ఇన్స్పెక్టర్ లు , ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**– రాజన్న ఆలయం వద్ద 150మంది పేదలకు అన్నదానం..**



వేములవాడ..దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1240 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రాజన్న ఆలయం వద్ద ఉన్న 150 మంది పేదలకు, భక్తులకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా అన్నదాతా సుఖీభవ అన్నదానంమహాదానం నమిలకొండ యమున మరియూ వీరి కుమారులు ప్రణవ స్వరూప్ శర్మ,ప్రణీత్ శర్మ,కాసారపు జ్యోతి శ్రీనివాస్ దంపతులు మరియూ వీరి కూతురు అక్షిత, కుమారుడు సాయి చరణ్,మరియాల బాలలక్ష్మి వేణు దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు,ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,మహమ్మద్ అబ్దుల్ రఫీక్,ప్రతాప నటరాజు,చల్లా సత్తయ్య,సిన్నన్, అక్కనపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు...

## స్వాములవారి గ్రామంలో వినాయకుని మండపం ఘనంగా 24 గంటల భజన కార్యక్రమం

సెప్టెంబర్ సోమవారం తేది:16-9-2024, నాంపల్లి మండలం, రిపోర్టర్ దుబ్బ నరసింహ . మునుగోడు నియోజవర్గంలో సోమవారం నాడు నాంపల్లి మండలం గ్రామం స్వాములవారి లింగోటం మహాగణపతి నవరాత్రులు పూజలు ప్రతిరోజు పూలు, పండ్లు, నైవేద్యాలు, సమర్పించి అంగరంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. ఎల్లవేళలా విఘ్నేశ్వరుని ఆశిస్సులు ఉండాలని, విఘ్నాములు తొలగిపోవాలని, 24 గంటలు భజన కార్యక్రమం జరిపించారు. వినాయకుని లడ్డు వేలంపాట పడడం జరిగింది. ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి 25000 వేలకు లడ్డు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంనికి చింతపల్లి మాజీ జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి ఏడు దొడ్లప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## 1956 వరకు గవర్నర్ గా నిజాం ఉంటే హైదరాబాద్ విముక్తి ఎట్లా అయిందో బిజెపి సమాధానం చెప్పాలి




సెప్టెంబర్ 16 జహీరాబాద్ : తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో కె. నరసింహులు అధ్యక్షతన మీటింగ్ జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరిక పరిపాలనకు, భూస్వామ్య పెత్తందారుల ఆధిపత్యాలు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం ద్వారా నిజాం మరియు భూస్వాముల ఆగడాలను నిలవరించారని తెలిపారు. ప్రజలపై బలవంతంగా పన్నులు వసూలు చేసే పట్వారి కరణం వ్యవస్థ ఆనాడు కొనసాగింది. వీళ్లు తమ ఇష్టారాజ్యంగా పన్నులు వసూలు చేసేవారు. కరువు ,కాటకాలు వచ్చి పంటలు పండక పోయినా,శిస్తు కట్టలేని ప్రజల దగ్గర ఉన్న భూములను బలవంతంగా లాక్కున్నారు ఎలాంటి దుర్మార్గమైన పరిస్థితులు ఆనాడు ఉన్నాయి. పన్నుల ద్వారా వసూలు కాపాడిన ధనం వలన ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిజాం రాజు ఉన్నాడు. ఈ ఆధిపత్యం, అణచివేత నుంచి మొదలైన ప్రజా ఉద్యమం సాయుధ తిరుగుబాటుకు దారితీసింది. ఉద్యమ ఉధృతంతో నిజాంపాలన కుప్పకూలే దశకు చేరుకుంది. సరిగ్గా ఇదే అదునుగా భావించిన కేంద్రం ఇటు నిజాం ను తమకు అనుకూలంగా మలచుకోవడం అటు కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగుతున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని అణచివేయడం కోసం కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానంలోకి తన సైనిక బలగంతో దిగాడు. ప్రజలు భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్న లక్షలాదికరాల భూములను, అధికారాలను తిరిగి భూస్వామ్య వర్గానికి కట్టబెట్టడానికి మరియు నిజాం యొక్క ఆస్తులను పరిరక్షణ కోసం అంతర్గతంగా ఒక చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగానే 1956 వరకు నిజాం (గవర్నర్) రాజ్ ప్రముఖ్ గా కొనసాగటమే కాకుండా నష్టపరిహారం, రాజభరణాలు,అనేక సంవత్సరాలు పొందటానికి అంగీకార పత్రం రాసుకున్నారు. ఈ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియనీయకుండా బిజెపి ఈ పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు తిరుగుబాటు చేశారని ఒక తప్పుడు సంకేతాన్ని, చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధికి ప్రయత్నం చేస్తున్నది. హైదరాబాద్ సంస్థానం పటేల్ సైన్యంతో విముక్తి, విమోచన అయితే ఎందుకు నిజాం గవర్నర్ పదవిలో ఉన్నాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామాలలో దేశ్ ముఖ్, పటేల్ , పట్వారి,దొరల ల యొక్క దుర్మార్గమైన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు సాయుధ పోరాటం చేసి వాళ్లను గ్రామాలనుంచి తరిమితన్నారు. బిజెపి పార్టీ ఈ దొరల భూస్వాములు చేసిన ఆగడాల గురించి, మహిళలపై వారు చేసిన అత్యాచారాల పై మాట్లాడకుండా ఉండటం అంటే భూస్వాములకు మద్దతు పలకడమే అని అన్నారు.భూ పోరాటాలు చేసిన ఘనత సిపిఐదే –జలాలుద్దీన్ సిపిఐ జిల్లా కార్యదర్శి.ఉమ్మడి మెదక్ జిల్లాలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు చేసి భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర ఉన్నదని అన్నారు. సిపిఐ నాయకత్వంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో .పూజ,ఆనంద్, చిరంజీవి, అశోక్, రాము, దత్తు రెడ్డి, ఆనంద్, సుధాకర్ విశ్వనాథ్ శంకర్ ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీను నాయక్.

**– నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి**




సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని డాకు తండా గ్రామ పంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరంటోతు శ్రీను నాయక్ ను యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగు జాడల్లో నడుచుకుంటు ఈరోజు వరకు కూడా ఆయన వెంటే వుంటు కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలు గుర్తించి నాకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నేడు కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షుడిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రత్యేకంగా తన ఎన్నికకు సహకరించిన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.అలాగే మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నేను ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండి సీనియర్ నాయకులు చెప్పే సలహాల సూచనలు పాటిస్తూ అందరినీ కలుపుపోతాను అని ఆయన అన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త నాకు సహకరించి రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అని కార్యకర్తలనీ కోరడం జరిగింది.

## దుర్గ్-విశాఖ, నాగ్‌పూర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ సహా 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించిన పీఎం మోదీ

పీఎం నరేంద్ర మోదీ సోమవారం 6 వందభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో ఒకటి దుర్గ్–విశాఖపట్నం మధ్య నడుస్తుంది. ఇది విశాఖ నుంచి ప్రయాణించే నాలుగో వందేభారత్ రైలు. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. ఈ 6 రైళ్లలో నాగ్‌పూర్–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ కూడా ఉంది. ఇది 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. వారణాసి–ఢిల్లీ మధ్య నడిచే భారత తొలి 20 కోచ్?ల వందే భారత్ రైలునూ పీఎం ప్రారంభించారు.



# గణేష్ నిమజ్జనం, ప్రశాంత వాతావరణంలో జరగాలి

- **గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **గణేష్ నిమజ్జనం రూట్లో సి.సి కెమెరాల ఏర్పాటు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం**
- **గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలి**
- **మద్యం తాగి వాహనం నడుపరాదు తాగి నడిపితే చర్యలు తప్పవు**
- **జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.**



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీల వారు పోలీసు వారి సూచనలను పాటించాలని తెలిపినారు. గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరిగాయనీ, అలాగే గణేష్ నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రజలు సంతోషకరమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఇప్పటికే పోలీసు శాఖ ప్రతి వినాయక మండపం వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని, గణేష్ నిమజ్జనం యాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ గారు పేర్కొన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించినారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం కోసం కండిషన్లో ఉన్న వాహనాలు మాత్రమే గణేష్ యాత్రకు వినియోగించాలని అన్నారు. గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని, మద్యం తాగి వాహనం నడుపరాదని, తాగి నడిపితే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జన సమయంలో నీళ్లలో దిగకూడదని సూచించారు. ఇతర మతాలను గాని, ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి రెచ్చగొట్టే పనులు, వాఖ్యలు చేయవద్దన్నారు. చిన్నారులను, వృద్ధులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని జాగ్రత్త చూసుకోవాలని కోరారు. జిల్లాలో ప్రశాంతంగా గణేష్ యాత్ర, నిమజ్జన నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని, ఎవరయినా శాంతిభద్రతల విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే సంబధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఏదైనా సంఘటన జరిగితే నిర్వహకులు వెంటనే స్థానిక పోలీసులకు, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712657888 లేదా డయల్ 100 కు తెలియజేయాలని, అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని ప్రజలను కోరారు. గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీలకు మరియు కమిటీ సభ్యులకు మరియు ప్రజలకు తెలియజేయడం ఏమనగా గణేష్ నిమజ్జనం దృష్ట్యా, శోభయాత్ర నిర్వహించువారు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి. శోభయాత్రలో డీజే సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సును సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును. శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు మరియు కమిటీ సభ్యులు బాధ్యత వహించవలెను. విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెను. ్శోభా యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు. ్శోభా యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. ్నిమజ్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేయవలెను. ్రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడంవంటివి చేయరాదు. కనుల పండుగగా జరుగు గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదు. ్ప్రతి విగ్రహం నిమర్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని, వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదు. నిమజ్జన రూట్లలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు సిబ్బందికి అందరూ సహకరించగలరు. ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్లో సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతోంది., ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని ఈ సి.సి టివిలు 24ఐ7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో వుంటాయి. నిమజ్జన సమయమున ఏమైనా ఇబ్బందులు తలెత్తినా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712657888 కి గానీ 100 కి గానీ సంప్రదించగలరు. నిమజ్జనం రోజు ఆయా రూట్లలో విద్యుత్ శాఖ, ఆర్ అండ్‌బీ శాఖల మరియు ఇతర అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా భద్రతాపరమైన పూర్తి ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ తెలిపారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

**– తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే హక్కు బిజెపి పార్టీకి లేదు**

**– సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు**




షాద్ నగర్ నియోకవర్గం ఇన్చార్జి మెగావత్ నరేందర్) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి నేటి వర్గ పోరాటాలకు నాంది అని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు సోమవారం నాడు షాద్నగర్ పట్టణంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ సభను ఏర్పాటు చేశారు దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యుడు ఎం శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ నాడు జరిగిన భూమి భక్తీ విముక్తి పోరాటం గడీల పాలన నుండి నిజాం దేశముకుల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన పోరాటం నేటికీ ప్రపంచ పోరాటాలకు అది స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు నిజాము ముస్లిం కాబట్టి ఇది హిందువుల పోరాటం అని చరిత్రను ఒకరికరిస్తున్న బిజెపి వీలిన దినం జరపాలని డిమాండ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన మండిపడ్డారు వీలిన దినమని ఒక పార్టీ నిద్రోహ దినమని మరో పార్టీ తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధంలేని నాయకులు పార్టీలు జెండాలు ఇప్పుడు గొంతేతి మాట్లాడే నాయకులు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు ఆ పోరాటంలో పాల్గొన్నది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించింది కమ్యూనిస్టులు కానీ ఆ పోరాటంలో పాల్గొనని జెండాలు పార్టీలు ప్రజల ముందుకు వచ్చే వక్రీకరించి మాట్లాడి తెలంగాణ సాయుధ పోరాటం గురించి తప్పు త్రోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు తెలంగాణ సాయుధ రైతంగ పోరాట స్ఫూర్తితో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్తులో వర్గ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు ఈ వార్షికోత్సవ సభలో సిపిఐ మండల కార్యదర్శిలు ఎండి షకీల్ గడ్డం జంగయ్య చంద్రబాబు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ నాయకులు శివ విజయ్ ఆకాష్ సాయి .అజ్మత్ అలీ డి ఎల్లయ్య మైసయ్య తదితరులు పాల్గొన్నారు


## యాదాద్రి స్టార్ వన్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

51 వేల రూపాయలకు దక్కించుకున్న అభినవ్ కోటగడ్డ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజుల రామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం ఫేస్ 2 యాదాద్రి స్టార్ వన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లడ్డు వేలం పాటలో అభినవ్ కోటగడ్డ 51000/ వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణరావు గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కోటగడ్డ, నర్సింలు కోటగడ్డ, సాయి తేజ, సాయి చరణ్, శ్రావణ్ కుమార్ , సామెల్, వెంకటేష్ గౌడ్, గిరి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్సెట్టిపేట లో రూ..70 వేలు పలికిన వినాయకుడి లడ్డు

సెప్టెంబర్ 16 లక్సెట్టిపేట పట్టణంలో ఈ ఏడు గణేష్ లడ్డూకు వేలం పాటలో రికార్డు ధర పలికింది. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా ఈ ఏడు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు వేలం హోరాహోరీగా సాగింది. చివరకు పట్టణానికి చెందిన ఫర్టిలైజర్ వ్యాపారి నరేందుల చంద్రశేఖర్ 70 వేలకు వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్నాడు. ఇండియన్ గ్యాస్ డీలర్ గోలి రాజశేఖర్ ఫర్టిలైజర్ వ్యాపారి నరేందుల చంద్రశేఖర్ మధ్య పోటాపోటీగా ఈ వేలంపాట సాగింది. అనంతరం లడ్డు ని వేలంపాట లో కైవసం చేసుకున్న చంద్రశేఖర్ కు ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## యాదాద్రి స్టార్ వన్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



(కుత్బుల్లాపూర్ నత్తి స్వామి సెప్టెంబర్ 16) వేలంలో స్వామి వారి లడ్డూను 51 వేల రూపాయలకు దక్కించుకున్న అభినవ్ కోటగడ్డ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజుల రామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం ఫేస్ 2 యాదాద్రి స్టార్ వన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లడ్డు వేలం పాటలో అభినవ్ కోటగడ్డ 51000/ వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణరావు గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కోటగడ్డ, నర్సింలు కోటగడ్డ, సాయి తేజ, సాయి చరణ్, శ్రావణ్ కుమార్ , సామెల్, వెంకటేష్ గౌడ్, గిరి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక


# రెండ్రోజుల్లో రాజీనామా

## నవంబర్‌లోనే అసెంబ్లీ ఎన్నికలకు డిమాండ్



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రెండ్రోజుల్లో రాజీనామా చేస్తానని ఆమాద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ప్రకటించారు. తాను నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు, నిజాయితీపరుడినని ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టబోనని ఆయన చెప్పారు. కేజ్రీవాల్ అమాయాకుడా..? దోషా..? అని తాను ఢిల్లీ ప్రజలను అడగదలుచుకున్నానని తెలిపారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంతో ఆరు నెలల తరువాత శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆదివారం నాడిక్కడ ఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. ఫిబ్రవరిలో ఢిల్లీ ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే మహారాష్ట్రతో పాటు నవంబర్‌లోనే ఢిల్లీకి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ఆశీర్వాదంతో బిజెపి కుట్రలన్నింటినీ తిప్పికొట్టే శక్తి తమకుందని చెప్పారు. బిజెపికి నిజాయితీ లేదని, అందుకే ఆ పార్టీ వాళ్లు నిజాయితీకి భయపడుతున్నారన్నారు. 'డబ్బు నుంచి అధికారం, అధికారం నుంచి డబ్బు' అనే ఆటలో తాను భాగం కాలేదన్నారు. కోర్టుల ద్వారానే తనకు న్యాయం జరిగిందని చెప్పారు. ప్రజా న్యాయస్థానం కూడా తమకు న్యాయం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వతంత్ర సమరయోధులను బంధించిన ఆంగ్లేయులు అప్పట్లో సహచరులను కలుసుకునేందుకు వీలుకల్పించారని, కానీ మోడీ సర్కార్ తనకు తన మిత్రులను జైలులో ములాకత్ అవ్వడానికి కూడా అనుమతించకుండా వేధింపులకు గురి చేసిందన్నారు. జైల్లో ఉన్న ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు కేజ్రీవాల్ చెప్పారు. ఢిల్లీ నూతన సిఎంను ఎన్నుకునేందుకు ఆప్ ఎమ్మెల్యేలతో రెండు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# టైఫూన్ యాగి బీభత్సం..

## ఆ మూడు దేశాలకు భారత్ మానవతా సాయం



అత్యంత శక్తివంతమైన యాగి తుపాన్ కారణంగా మయన్మార్, లావోస్, వియత్నాం దేశాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించగా అనేక మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దీంతో ఆయా దేశాల ప్రజలను ఆదుకునేందుకు భారత్ అత్యవసర మానవతాసాయం పంపింది. 'ఆపరేషన్ సద్భవ్' పేరుతో భారత్ ఈ సాయాన్ని అందజేసింది. యాగి తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రజలకు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ భారత్ సాయం అందజేస్తోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. లావోస్‌కు ప్రత్యేక విమానంలో జనరేటర్ సెట్‌లు, వాటర్ ప్యూరిఫైయర్‌లు, ట్యాబ్లెట్‌లు, క్రిమిసంహారకాలు, పరిశుభ్రత కిట్‌లు, దోమ తెరలు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగ్‌లతో సహా 10 టన్నుల సహాయాన్ని పంపినట్టు వెల్లడించారు. అలాగే భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ సాత్పురాలో దుస్తులు, మందులతో సహా మరో 10 టన్నుల సహాయాన్ని మయన్మార్‌కు పంపారు. భారత వైమానిక దళానికి చెందిన మరొక విమానంలో వియత్నాంలోని బాధిత కమ్యూనిటీలకు సహాయం చేయడానికి నీటి శుద్ధి వస్తువులు, నీటి కంటైనర్లు, దుప్పట్లు, వంటగది పాత్రలు, సోలార్ లాంతర్‌లతో సహా 35 టన్నుల సహాయాన్ని తీసుకువెళ్లింది. వియత్నాంకు మానవతావాద మద్దతు అందించడం సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంతో గుర్తించబడిన రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు నిదర్శనమని విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా, టైఫూన్ యాగి వల్ల ఉత్తర లావోస్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడటంతో వ్యవసాయ భూములకు తీవ్ర నష్టం కలిగించాయి. దాదాపు 40,000 మంది ప్రజలను ప్రభావితమయ్యారు. అలాగే వియత్నాంలో 254 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 82 మంది తప్పిపోయారని ఆ దేశ ప్రభుత్వం వెల్లడించింది. ఇక కొండచరియలు విరిగిపడటం, చెట్లు కూలిపోవడం, వరదల కారణంగా 800 మందికి పైగా గాయపడ్డారు. 188,000 కంటే ఎక్కువ ఇళ్లు ధ్వంసమయ్యాయి.

# యెమెన్ నుండి సెంట్రల్ ఇజ్రాయెల్‌లోకి క్షిపణి ప్రయోగం

ఇజ్రాయెల్–హమాస్ మధ్య సంధి చర్చలు జరుగుతున్నప్పటి ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా యెమెన్ నుంచి సెంట్రల్ ఇజ్రాయెల్‌లోకి క్షిపణి ప్రయోగం జరిగింది. అయితే ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఈ దాడి ఆదివారం ఉదయం జరిగినట్లు ఇజ్రాయెల్ మిలటరీ ధృవీకరించింది. యెమెన్ నుండి వచ్చిన ఉపరితల క్షిపణి, తూర్పు నుండి సెంట్రల్ ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించిందని, అయితే అది బహిరంగ ప్రదేశంలో ఎవరూ లేని చోట పడటంతో ఎలాంటి నష్టం సంభవించలేదని మిలటరీ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడికి సంబంధించిన ఫొటోలను AFP ఫోటోగ్రాఫర్‌లు విడుదల చేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నట్లు ఆ ఫొటోలో చూడొచ్చు. అయితే ఈ దాడి హుతీ తిరుగుబాటుదారులు చేసినట్లు ఇజ్రాయెల్ అధికారులు భావిస్తున్నారు. అటూ ఈ దాడి గురించి హుతీ నాయకులు ఎలాంటి ప్రకటన చేయలేదు

. ఇజ్రాయెల్ హమాస్‌పై దాడి చేయడం ప్రారంభించినప్పటి నుంచి పాలస్తీనియన్లకు సంఘీభావంగా హుతీలు, ఇజ్రాయెల్ అలాగే దానికి సంబంధించిన ఆస్తులు, షిప్‌లపై దాడులు చేస్తున్నారు.

# జోర్డాన్ ప్రధాని రాజీనామా.. తదుపరి పీఎం ఆయనే?




జోర్డాన్ ప్రధాన మంత్రి బిషర్ అల్–ఖసావ్నే ఆదివారం తన పదవికి రిజైన్ చేశారు. ఈ మేరకు కింగ్ అబ్దుల్లా IIకి రాజీనామా లేఖను అందజేసినట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి. దేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రముఖ ఇస్లామిక్ పార్టీ ఇస్లామిక్ యాక్షన్ ఫ్రంట్ విజయం సాధించింది. 138 సీట్లలో 31 స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 70 సీట్లు అవసరం. మిగతా పార్టీలు సైతం ఇస్లామిక్ యాక్షన్ ఫ్రంట్‌కు మద్దతు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. 1989 ఎన్నికల తర్వాత తొలిసారిగా ఇస్లామిక్ పార్టీలకు అధిక సీట్లు వచ్చాయి. దీంతో జోర్డాన్‌లో ఇస్లామిక్ ప్రతిపక్షం పైచేయి సాధించడంతో ఖసావ్నే రిజైన్ చేసినట్టు తెలుస్తోంది. జోర్డాన్ తదుపరి ప్రధానిగా జాఫర్ హసన్ జోర్డాన్ నియామకం అయ్యే చాన్స్ ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం ఆయన కింగ్ అబ్దుల్లా కార్యాలయంలో చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ఖసావ్నే 2020 అక్టోబర్ 12న దేశ 24వ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# సందీప్ ఘోష్‌కు 17 వరకూ కస్టడీ

కోల్‌కతా: కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్స్‌పల్ సందీప్ ఘోష్‌కు ఈ నెల 17 వరకూ సీబీఐ కస్టడీని విధిస్తూ స్థానిక కోర్టు ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. తాలా పోలీసు స్టేషన్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి (ఓసీ) అభిజిత్ మండల్‌కు కూడా అదే తేదీ వరకూ సీబీఐ కస్టడీని విధించింది. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి వారిద్దరిని సీబీఐ కోర్టు ముందు హాజరుపరచింది. ఈ కేసులో వారిద్దరిది కీలక పాత్ర అని, వారిద్దరిని కలిసి విచారించనున్నామని సీబీఐ తెలిపింది. ఘటన వెలుగుచూసిన అనంతరం ఇద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూనే ఉన్నారని, ఈ కేసులో ఎలా ముందుకెళ్లాలో మండల్‌కు సందీప్ సూచనలు చేసినట్లు కోర్టులో సీబీఐ వివరించింది. హత్యాచార బాధితురాలికి న్యాయం కోరుతూ జూనియర్ వైద్యులు ఆదివారం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ ప్రాంతంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కోల్‌కతా పోలీసు కమిషనర్ వినీత్ గోయల్, రాష్ట్ర వైద్య కార్యదర్శి రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. "36 రోజులుగా ఎదురు చుస్తున్నాం. మా సోదరికి ఎప్పుడు న్యాయం దొరుకుతుంది" అని ఓ నిరసనకారుడు పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన బాధితురాలికి న్యాయం కోరుతూ కొందరు విశ్రాంత సైనికాధికారులు ఆదివారం నగరంలోని జాదవ్‌పుర్ 8బీ బస్టాండ్ నుంచి గోల్‌పార్క్ వరకూ ర్యాలీ నిర్వహించారు. వీరంతా పురూలియా సైనిక్ స్కూల్ పూర్వవిద్యార్థులు. అదేవిధంగా కలకత్తా బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు నగరంలోని వెల్లింగ్టన్ ప్రాంతంలో నిరసన చేపట్టారు. సాల్ట్‌లేక్ వద్ద కరుణామయి ప్రాంతంలో వందలమంది నర్సులు ర్యాలీ చేపట్టారు. ఈ కేసులో నిందితులందరిపై తక్షణం చర్యలు చేపట్టాలంటూ ఆదివారం సాయంత్రం బెహాలా వద్ద రూబీ క్రాసింగ్–పాటులి, పర్ణశ్రీ ప్రాంతలో ప్రజలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు.

# ఆ కారణం వల్లే ఉక్రెయిన్ తీవ్రంగా నష్టపోతోంది..



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాశ్చాత్య దేశాలు ఆయుధాలు నెమ్మదిగా సరఫరా చేస్తుండటం వల్లే తమ దళాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడారు. తూర్పు ఉక్రెయిన్‌లోని కొన్ని ప్రాంతాలలో రష్యా పట్టుసాధిస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని చెప్పారు. ఉక్రెయిన్ సైన్యం అక్కడ సన్నద్ధం కాలేదని స్పష్టం చేశారు. తమ సైనికులకు ఆయుధాలు కరువయ్యాయని నొక్కి చెప్పారు. అమెరికా, యూరోపియన్ దేశాలు అందిస్తున్న ఆయుధ ప్యాకేజీలు చాలా నెమ్మదిగా వస్తున్నాయని చెప్పారు. తాము సిద్ధంగా ఉండటానికి 14 బ్రిగేడ్‌లు అవసరమని, కానీ ఇప్పటి వరకు కేవలం నాలుగు కూడా సిద్ధం చేయలేదని తెలిపారు. ఆయుధాల సరఫరాలో వేగం పెంచాలని సూచించారు. రష్యాలో లోతైన సైనిక లక్ష్యాలను ఛేదించడానికి సుదూర ఆయుధాలను ఉపయోగించేందుకు ఉక్రెయిన్‌కు యూఎస్ అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే రష్యన్ జెట్‌లు 500 కిలోమీటర్ల వరకు పనిచేయడం ప్రారంభించాయని తెలిపారు. ఉక్రెయిన్ ను బలపరిస్తే రష్యా తమంతట తామే చర్చలకు తిరిగి వస్తుందని నొక్కి చెప్పారు. మరోవైపు ఉక్రెయిన్‌కు గణనీయమైన సహాయ ప్యాకేజీ అందించేందుకు కృషి చేస్తున్నామని వైట్‌హౌస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివన్ తెలిపారు.

# ట్రంప్‌కు సమీపంలో మరోసారి కాల్పుల కలకలం..



అమెరికా మాజీ అధ్యక్షుడు,రిపబ్లికన్ అధినేత డొనాల్డ్ ట్రంప్ నకు సమీపంలో మరోసారి కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో తన గోల్ఫ్ క్లబ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా సమీపంలో కాల్పులు జరిగాయి. దీంతో అప్రమత్తమైన యూఎస్ సీక్రెట్ సర్వీస్ పోలీసులు ట్రంప్‌ను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించారు. తుపాకీతో ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పులు జరిపిన నిందితున్ని 58 ఏళ్ల ర్యాన్ వెస్లీ రౌత్‌గా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు గుర్తించారు. అయితే ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు (భారత కాలమాన ప్రకారం రాత్రి 11.30 గంటలు) జరిగింది. ముష్కరుడు ట్రంప్‌కు దాదాపు 275–450 మీటర్ల దూరంలో ఉన్నాడు. అలాగే ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న ప్రదేశానికి దగ్గరగా పొదల్లో నుంచి ఏకే 47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పుల ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీక్రెట్ సర్వీస్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే రెండు నెలల క్రితం, పెన్సిల్వేనియా రాష్ట్రం బట్లర్ నగరంలో ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు ట్రంప్ పై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో ట్రంప్ ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా మరోసారి కాల్పుల ఘటన జరగడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.

# హైతీలో ఘోర ప్రమాదం.. పెట్రోల్ ట్యాంకర్ పేలి 25 మంది మృతి

శనివారం హైతీ తీర నగరం మిరాగానేలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్నపెట్రోల్ ట్యాంకర్ ఆకస్మాత్తుగా పేలిపోయింది. ఈ ఘటనలో 25 మంది మృతి చెందగా,మరో 40 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తాపడటంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. శనివారం ఉదయం ఇంధన ట్యాంకర్ రోడ్డుపై వెళ్తుండగా టైరు పంక్చర్ అయింది. దీంతో ట్యాంకర్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ఆయిల్ కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఈ సమయంలో పేలుడు జరిగడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కొన్ని నిమిషాల్లోనే ఘోరం జరిగింది. పేలుడులో తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స కోసం హెలికాప్టర్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటన స్థలాన్నిహైతీ తాత్కాలిక ప్రధాని(%ుఖఔఅ ాతీఱఎవ వీఱఅఱర్‌వతీ%) గ్యారీ కొనిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'ఇది చాలా భయంకరమైన ప్రమాదం. ఘటనలో గాయపడిన వారికి చికిత్స అందించేందుకు అత్యవసర బృందాలు పనిచేస్తున్నాయని,బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు.

# వైద్యులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డు

న్యూఢిల్లీ : దేశంలో వైద్య సేవలు అందించేందుకు అర్హత ఉన్న ఎంబీబీఎస్ వైద్యులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఉండాలన్న లక్ష్యంతో జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) ఇటీవల విడుదల చేసిన నేషనల్ మెడికల్ రిజిస్టర్(ఎన్ఎంఆర్) ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ క్రమంలో ఆధార్ కార్డు ఆధారంగా వైద్యుల ధ్రువీకరణను నిర్ధారించుకుంటారు. ఇండియన్ మెడికల్ రిజిస్టర్(ఐఎంఆర్)లో పేర్లు నమోదు చేసుకున్న ఎంబీబీఎస్ డాక్టర్లు అందరూ ఎన్ఎంఆర్‌లోనూ తమ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఎన్ఎంసీ ఓ ప్రకటనలో పేర్కొంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడానికి వైద్యులకు వారి ఆధార్ కార్డు, ఎంబీబీఎస్ డిగ్రీ సర్టిఫికెట్ డిజిటల్ కాపీ, మొదటిసారి నమోదు చేసుకున్న రాష్ట్ర వైద్య మండలి/భారత వైద్య మండలి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అవసరమని తెలిపింది. వివరాల నమోదు అనంతరం ఆ దరఖాస్తు సంబంధిత రాష్ట్ర వైద్య మండలి(ఎస్ఎంసీ)కి చేరుతుంది. దరఖాస్తును సమీక్షించేందుకు ఎస్ఎంసీ దాన్ని సంబంధిత వైద్య కళాశాలకు చేరవేస్తుంది. ఈ సమీక్ష పూర్తయిన తర్వాత చివరగా ఎన్ఎంసీ ఆ వివరాలను ధ్రువీకరించడంతో వైద్యులకు కొత్త ఎన్ఎంఆర్ గుర్తింపు కార్డు జారీ అవుతుంది.

# బంగ్లాదేశీలు, రోహింగ్యాలతో ఝార్ఖండ్‌కు ముప్పు



జంశెడ్‌పుర్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బంగ్లాదేశీలు, రోహింగ్యాల చొరబాట్లను జార్ఖండ్‌లోని జేఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. వీరి చొరబాట్లు కారణంగా సంతాల్ పరగణాలు, కొల్హాన్ ప్రాంతాల్లో జనాభా అసమతుల్యతలు ఏర్పడి రాష్ట్రానికి ముప్పుగా పరిణమించిందన్నారు. అక్కడ గిరిజన జనాభా తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులు పంచాయతీ వ్యవస్థలపై పెత్తనం సంపాదించి.. భూములను ఆక్రమిస్తూ..రాష్ట్రానికి చెందిన కుమార్తెలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు.

ఈ నేపథ్యంలో ప్రతి ఝార్ఖండ్ పౌరుడు అభద్రతా భావంతో ఉన్నారని మోదీ పేర్కొన్నారు. జంశెడ్‌పుర్‌లోని గోపాల్ మైదాన్‌లో ఆదివారం భాజపా ఏర్పాటు చేసిన పరివర్తన్ మహార్యాలీలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. అధికార జేఎంఎం పార్టీ చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. పొరుగుదేశం నుంచి వచ్చే అక్రమ వలసదారులు అధికార పార్టీని ప్రభావితం చేసే స్థితికి చేరుకున్నారన్నారు. బంగ్లాదేశ్ అక్రమవలసదారుల చొరబాట్లపై దర్యాప్తునకు స్వతంత్ర కమిటీ ఏర్పాటుకు ఝార?ండ్ హైకోర్టు ఆదేశించినప్పటికీ చొరబాట్లేమీ లేవంటూ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోందని ఆక్షేపించారు. జేఎంఎం, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు జార?ండ్‌కు అతిపెద్ద శత్రువులని మోదీ అభివర్ణించారు.

# అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యం

గుజరాత్ : అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని ప్రధానమంత్రి మోడీ తెలిపారు. సోమవారం గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మోడీ మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ప్రజలు తమకు మూడోసారి అధికారం అప్పగించారని అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని సంకల్పం తీసుకున్నామన్నారు. గడిచిన వంద రోజుల్లో గ్రీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేశామన్నారు. అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇక్కడి అనేక ఇళ్లు, కార్యాలయాలకు సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని మోడి తెలిపారు. అయోధ్యతో పాటు 16 ఇతర ప్రాంతాలను మోడల్ సోలార్ సిటీలుగా అభివఅద్ధి చేసేందుకు కఅషి చేస్తున్నామని ప్రధాని మోడి ప్రకటించారు.

# చేతబడి నెపంతో ఐదుగురి హత్య

ఛత్తీస్‌గఢ్: చేతబడి చేస్తున్నారని నెపంతో ఛత్తీస్‌గఢ్‌లోని ఐదుగురిని కొట్టి చంపారు. గిరిజనులు అధికంగా ఉండే సుక్మా జిల్లాలోని ఒక గ్రామంలో ఆదివారం ఈ దారుణం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వారు తెలిపారు. గురువారం (సెప్టెంబర్ 12) ఇదే విధమైన సంఘటన రాష్ట్రంలోని బలోదబజార్–భటపరా జిల్లాలోని ఒక గ్రామంలో జరిగింది. వారి కుటుంబ సభ్యుడు చేతబడి చేశాడనే అనుమానంతో ఒక పసికందుతో సహా కుటుంబంలోని నలుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం, 2015–2021లో చేతబడి (మంత్రవిద్య)ను చేస్తున్నారనే నెపంతో 663 మంది మహిళలు హత్యకు గురైయ్యారు. అంటే ఏడాదికి 95 మంది మరణించినట్లు నివేదికలు తెలిపాయి. మారుమూల ప్రాంతాల్లోని అనేక కేసులు నమోదు కానందున వాస్తవ సంఖ్య చాలా ఎక్కువగా ఉండవచ్చు. 2015–2020 మధ్య కాలంలో చేతబడి నిరోధక చట్టం కింద ఒక్క జార?ండ్‌లోనే 4,556 కేసులు నమోదయ్యాయి.

# జీవితాంతం ప్రజల హక్కుల కోసం పొరాడిన యోధుడు ఏచూరి

చెన్నయ్ : కమ్యూనిస్టు యోధ సీతారాం ఏచూరికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఘన నివాళులర్పించారు. చెన్నయ్ లోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఏచూరి చిత్ర పటానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. స్టాలిన్‌తో పాటు సిపిఐ, డిఎంకె, కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు, వివధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఏచూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ జీవితాంతం ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు ఏచూరి అని జోహార్లు అర్పించారు. వైద్య విద్యా బోధన కోసం తన దేహాన్ని దానం చేసి మరణానంతరం కూడా ప్రజా సేవలో పరితపించిన చిరస్మరణీయ స్ఫూర్తిదాయక నేత అని కొనియాడారు. డిఎంకె ఎంపీ కనిమొళి మాట్లాడుతూ దేశంలోనే గొప్ప నాయకులు ఏచూరి అని, ఆయనకు తమ పార్టీ తరుపునే కాకుండా వ్యక్తిగతంగానూ తాను ఘన నివాళులర్పిస్తున్నానని తెలిపారు. ఏచూరి మరణం ఒక రాజకీయ రంగానికే కాకుండా దేశ మేధో రంగానికే తీరని లోటు అని చెప్పారు. భావి తరాలకు గొప్ప స్ఫూర్తి ప్రదాత ఏచూరి అని స్మరించుకున్నారు. రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ కూడా ఏచూరికి ఘన నివాళులర్పించారు. ఏచూరి లాంటి అతి కొద్దిమంది మాత్రమే తమ జీవితాలను సర్వం ప్రజల కోసమే త్యాగం చేస్తారని కొనియాడారు. ఏచూరి తనకు ఆప్త మిత్రుడుని, రాజ్యసభలో అనేక గంటల పాటు వివిధ అంశాలపై చర్చలు జరిపేవారమని సిబల్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

# రైతులకు పెద్ద ఉపశమనం

## ఉల్లి ఎగుమతులపై కీలక నిర్ణయం

మహారాష్ట్ర, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉల్లి, బాస్మతి బియ్యం ఎగుమతులకు సంబంధించిన కనీస ధరను శుక్రవారం ఎత్తివేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విదేశాలకు వీటి ఎగుమతులకు ఊతమివ్వడానికే కాకుండా రైతుల ఆదాయం పెరగడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. ఈ సమాచారాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అందించింది. రైతులు, ఎగుమతిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కిలో ఉల్లి సగటు ధర రూ.58గా కొనసాగుతోంది. భారతదేశంలో ఉల్లి గరిష్ట ధర కిలోకు రూ.80. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉల్లి ధరలపైనా ప్రభావం చూపనుంది. ఉల్లి



ఎగుమతిపై కనీస ఎగుమతి ధర షరతును తక్షణమే తొలగించినట్లు డిజీఎఫ్‌టి నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షల్ని తొలగించిన మోదీ సర్కార్.. ఇదే సమయంలో బాస్మతి బియ్యంపైనా కనీస ఎగుమతి ధర నిబంధన తొలగించినట్లు కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఒక నోటిఫికేషన్‌లో ఉల్లి ఎగుమతి విధానాన్ని తక్షణమే సవరిస్తున్నట్లు తెలిపింది. గత ఏడాది ఆగస్టులో ఉల్లిపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించాలని ప్రభుత్వం ఆదేశించింది. డిసెంబర్ 31, 2023 వరకు భారతదేశం ఉల్లిపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. అంతకు ముందు, డిసెంబర్ 8, 2023 న, ఈ సంవత్సరం మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతిని నిషేధించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భారతదేశంలో ఉల్లిని అత్యధికంగా ఎగుమతి చేసే రాష్ట్రం మహారాష్ట్ర కావడం గమనార్హం. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు ఉల్లిని ఎగుమతి చేసేందుకు దోహదపడుతుంది.

## బిజినెస్

### భారీగా పెరగనున్న వంట నూనెల ధరలు



మధ్య తరగతి వంటింటి ఖర్చు ఇకపై మరింతగా పెరగనుంది. ముడి, రిఫైన్డ్ వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని కేంద్రం ఒకేసారి 20 శాతం వరకు పెంచడంతో ఆ మేరకు వంటనూనెల ధరలు పెరగనున్నాయి. పామాయిల్, సోయా, సన్‌ఫ్లవర్ సహా వివిధ రకాల నూనెలపై ఈ భారం పడనుంది. వీటి ముడి నూనెలపై ఇప్పటి వరకు సుంకం ఉండేది కాదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 20 శాతం విధించడంతో పేద, మధ్య తరగతి జేబులకు చిల్లు పడనుంది. రిఫైన్డ్ పామాయిల్, సోయా, సన్‌ఫ్లవర్ నూనెలపై గతంలో 12.5 శాతం దిగుమతి సుంకం ఉండేది. దీనిని ఇప్పుడు 20 శాతం పెంచి 32.5 శాతం పెంచింది. ముడినూనెలపై సుంకాన్ని 27.5 శాతానికి, రిఫైన్డ్ నూనెలపై కస్టమ్స్ డ్యూటీని 35.75 శాతానికి పెంచింది. ఈ నెల 14 నుంచే ఇది అమల్లోకి రానుంది. అదే సమయంలో ఉల్లిపాయలపై ఎగుమతి సుంకం సగం తగ్గింది. ప్రస్తుతం 40 శాతం కస్టమ్స్ డ్యూటీ విధిస్తుండగా దానిని 20 శాతానికి తగ్గించింది.

### బీఎస్ఎన్ఎల్ నుంచి మరో అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్



ప్రైవేట్ టెలికాం కంపెనీలు భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలతో బీఎస్ఎన్ఎల్ పోటీ పడనుంది. ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ 4+ రీఛార్జ్ ప్లాన్‌తో తిరిగి వచ్చింది.రూ.485 రీఛార్జ్ ప్లాన్‌పై బీఎస్ఎన్ఎల్ 82 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. అధిక డేటా వినియోగం లేని కస్టమర్లకు ఈ రీఛార్జ్ ప్యాకేజీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు 82 రోజుల చెల్లుబాటుతో రూ. 485 రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో రోజుకు 1.5 జీబీ డేటాను వినియోగించుకోవచ్చు. దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా మీరు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. ఇది కాకుండా ఈ రీఛార్జ్ ప్లాన్ ద్వారా రోజుకు 100 ఉచిత ఎసెమ్మెస్‌లను అందిస్తోంది. ఈ తక్కువ-ధర ప్లాన్‌ను సెల్ఫ్-కేర్ యాప్‌లో చూడవచ్చు. అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత మొబైల్ నంబర్‌తో లాగిన్ చేసి ఓటీపీని సమర్పించండి. మీరు హోమ్ పేజీలోనే రూ. 485 రీఛార్జ్ ప్యాకేజీని చూస్తారు. బీఎస్ఎన్ఎల్ లక్ష 4+ టవర్ల లక్ష్యాన్ని చేరుకోవాలంటే, అది 2025 మధ్యకాలం వరకు వేచి ఉండాలి. బీఎస్ఎన్ఎల్ దేశీయంగా అభివృద్ధి చేసిన 4+ టెక్నాలజీ ఆధారంగా 4+ టవర్‌లను ఇన్‌స్టాల్ చేస్తోంది. దీనితో పాటు, స్వదేశీ 5+ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ప్రాథమిక పరీక్షలను కూడా ప్రారంభించింది. బీఎస్ఎన్ఎల్‌తో పాటు మరో ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ మీటీూ కూడా 5+టెస్టింగ్‌లో భాగంగా ఉంది. భారత నిర్మిత 5+ టెక్నాలజీని టెలికాం మంత్రిత్వ శాఖ, జ-ఊూ పరీక్షిస్తోంది. 75 రోజుల చెల్లుబాటుతో రూ. 500 లోపు అన్ని బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్‌లకు కూడా కంపెనీ ఆఫర్‌ను ప్రకటించింది.

### ఈవీ బ్యాటరీ రంగంలోకి రిలయన్స్ ఎంట్రీ



ఆసియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అత్యంత ఆశాజనకమైన రంగాల్లో ఒకటిగా ఉన్న ఈవీ బ్యాటరీల రంగంలో అడుగుపెట్టనున్నారు. ఈ రంగంలో రిలయన్స్ ఎంట్రీ తో కీలక మార్పులు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్న్నరు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ప్రొడక్టివ్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద గణనీయమైన 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ సెల్ కెమిస్ట్రీ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్‌ను పొందింది. క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ మెకానిజంపై ఆధారపడిన ఈ నిర్ణయం అభివృద్ధి చెందుతున్న ఈవీ మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వ పీఎల్ఐ పథకం రూ.3,620 కోట్ల ప్రయోజనాన్ని అందిస్తుంది. భారతదేశంలో ఈవీ బ్యాటరీ మార్కెట్ 2023లో సుమారుగా రూ. 49,000 కోట్లు విలువను కలిగి ఉంది. 2028 నాటికి దాదాపు రెట్టింపుగా రూ. 81,000 కోట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ బ్యాటరీల రంగంలో రిలయన్స్ ఎంట్రీ గురించి వివరాలను తెలుసుకుందాం. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో తన ఉనికిని పెంపొందించుకోవడం మరియు స్థిరమైన రవాణా వైపు పరివర్తనకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఏసీసీ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎల్ఐ స్కీమ్ కోసం గ్లోబల్ టెండర్‌ను జారీ చేసింది. ఏడు కంపెనీలు అవకాశం కోసం పోటీ పడుతున్నాయి. బిడ్డర్లలో ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ స్కీమ్‌లో పోటీపడుతున్నాయి. భారత ప్రభుత్వం యొక్క సీపీ పోర్టల్ ద్వారా నిర్వహించిన వేలం ప్రక్రియలో సాంకేతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరణాత్మక పరిశీలన ఉంటుంది. రిలయన్స్‌కు సంబంధించిన ప్రతిపాదన 10 జీడబ్ల్యూహెచ్ ఏసీసీ సామర్థ్యాన్ని సురక్షితమైన దాని సాంకేతిక, ఆర్థిక స్కోర్‌ల ఆధారంగా అత్యధిక ర్యాంక్‌ని పొందింది. ఈ టెండర్ ప్రక్రియ పోటీ స్వభావాన్ని ఎత్తిచూపుతూ మిగిలిన కంపెనీలను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు.


### ప్రపంచ అత్యుత్తమ 1000 కంపెనీల్లో భారత్ నుంచి 22 సంస్థలు

ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను టైమ్ మ్యాగజైన్ తాజాగా విడుదల చేసింది. "టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024" పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా.. వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటుదక్కించుకున్నాయి. ఇందులో దేశీయ కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందనుకుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంక్‌తో ఇన్ఫోసిస్, 134 ర్యాంక్‌తో విప్రో, 187 ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్ బ్యాంక్ ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 518 ర్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ 525 ర్యాంక్‌తో, కొటక్ మహేంద్రా బ్యాంక్ 551 ర్యాంక్ దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంక్, అదానీ గ్రూప్ 736 ర్యాంక్ సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్.. ఈ కంపెనీలకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతో పాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీల వృద్ధిని పరిగణలోకి తీసుకుంటారు. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగిఉన్న వాటిని ఎన్నుకుంటారు.

## స్పోర్ట్స్

# క్రికెట్లో అద్భుత దృశ్యం.. ఒకే ప్రేమ్ లో 13 మంది ప్లేయర్లు?

ప్రస్తుతం క్రికెట్ కి ఉన్న ఆదరణ ప్రపంచ దేశాలలో మరింత ఎక్కువగా పెరిగిపోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే క్రికెట్ ఎంటర్టైన్మెంట్ పొందడానికి అందరూ తెగ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు అందుకే ప్రపంచ నలుమూలల్లో ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగిన.. ఆ మ్యాచ్ లో ఎలాంటి ఆసక్తికర ఘటన జరిగిన కూడా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. అయితే క్రికెట్ అంటే జెంటిల్మెన్ గేమ్ అని అంటూ ఉంటారు. కానీ క్రికెట్లో ఎన్నోసార్లు ఫన్నీ ఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇక ఇలాంటి ఘటన ఏదైనా జరిగిందంటే అది ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ ఉంటుంది అని చెప్పాలి. ఇప్పుడు ఇలాంటి ఒక అరుదైన దృశ్యంకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫీల్డర్లు మైదానం మొత్తం ఫీల్డింగ్ చేయడం చూస్తూ ఉంటాము అన్న విషయం తెలిసిందే. బ్యాట్స్మెన్ కొట్టిన బంతిని ఎక్కడ బౌండరీ పోకుండా ఉండేలా పకడ్బందీగా ఆయా జట్టు కెప్టెన్లు ఫీల్డింగ్ సెట్ చేయడం చూస్తూ ఉంటాం. కానీ ఏకంగా జట్టులో ఉన్న 11 మంది ఆటగాళ్లు కూడా ఏకంగా బ్యాటింగ్ చేస్తున్న ప్లేయర్ నూ రౌండప్ చేసి కన్ఫ్యూజ్ చేయడం లాంటి అరుదైన ఘటనలు అప్పుడప్పుడు క్రికెట్లో జరుగుతూ ఉంటాయి. ఇటీవల ఇలాంటి ఘటన జరిగింది అని చెప్పాలి. ఏకంగా క్రికెట్లో ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇంగ్లాండు కౌంటి క్రికెట్లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్ గా మారిపోయింది. ఏకంగా ఒకే ఫ్రేమ్ లో 13 మంది ప్లేయర్లు కనిపించారు. సోమర్ సెట్ పై 252 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన సర్రే టీం 109/9 స్కోర్ వద్ద నిలిచింది. అయితే మూడు నిమిషాల్లో ఆట ముగుస్తుంది అన్న సమయంలో సోమర్ సెట్ బౌలర్ వికెట్ కీపర్ మాత్రమే కాకుండా 9 మంది ఫీల్డర్లనూ కూడా బ్యాట్స్మెన్ చుట్టూ ఉంచాడు ఆ జట్టు కెప్టెన్. దీంతో ఒత్తిడితో సర్రే బ్యాట్స్మెన్ టికెట్ సమర్పించుకున్నాడు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో సర్రే టీం కి చెందిన ఇద్దరు బ్యాట్స్మెన్లు ఇక సోమర్ సెట్ కు చెందిన 11 మంది ఆటగాళ్లు ఒకే ప్రేమలో కనిపించారు.




### 45 బంతుల్లో 139.. ఒక్కడే ఓడించాడు?



ఇండియన్ క్రికెట్లో కొత్త ప్రతిభకు కొదవ లేకుండా పోయింది అన్న విషయం తెలిసిందే. ఇక భారత్లో క్రికెట్ కి ఉన్న క్రేజ్ దృశ్య ఎంతో మంది యువకులు ఇక బంతి బ్యాట్ వైపుగా అడుగులు వేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే క్రికెట్ నే ఫ్యాషన్ గా మార్చుకుంటూ ముందుకు సాగుతూ టీమ్ ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహించాలని ఎంతగానో ఆశ పడుతున్నారు. ఇక ఇలా లక్ష్యాన్ని చేరుకునేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటున్నారు. దేశవాళీ క్రికెట్లో జరిగే టోర్నీలలో అదరగొడుతున్నారు అని చెప్పాలి. అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటూ టాక్ ఆఫ్ ది ఇండియన్క్రికెట్ గా మారి పోతున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఎంతోమంది యంగ్ ప్లేయర్లు బ్యాటింగ్లో సృష్టిస్తున్న విధ్వంసం ఇండియన్క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా ఆశ్చర్యపరుస్తూ ఉంది అన్న విషయం తెలిసిందే. తాను టీమిండియా ఫ్యూచర్ అనే విషయాన్ని కేవలం మాటలతో కాదు.. తమ ఆట తీరుతోనే నిరూపిస్తూ ఉన్నారు. అయితే ఇక్కడ ఇలాంటి ఒక విధ్వంసకరమైన ఇన్నింగ్స్ ఇండియన్క్రికెట్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. యువ ఆటగాడు వీరోచితమైన సెంచరీ గురించి ప్రస్తుతం అందరూ మాట్లాడుకుంటున్నారు. కేరళక్రికెట్ లీగ్ లో త్రిశూర్ టైటాన్స్ ఆటగాడు విష్ణు వినోద్ బ్యాటింగ్ విధ్వంసం ప్రోత్సహించాడు. అలిప్పీ రేపిల్స్ తో జరిగిన మ్యాచ్లో 65 బంతుల్లోనే 139 పరుగులు చేశాడు. ఇందులో 17 సిక్సర్లు ఐదు ఫోర్లు ఉన్నాయి. తొలత అలిపి 20 ఓవర్లలో 181 / 6 పరుగులు చేయగా.. వినోద్ వీర విహారం తో త్రిశూర్ జట్టు 12.4 ఓవర్ల లోనే లక్ష్యాన్ని చేరుకుంది. కాగా అతన్ని ముంబై ఇండియన్స్ 20 లక్షలకు కొనుగోలు చేసింది. అంతకుముందు ఢిల్లీ, సన్రైజర్స్ జట్ల తరఫున కూడా అతను ప్రాతినిధ్యం వహించాడు.

### కోహ్లితో ఫైట్.. నాకెంతో స్పెషల్



ప్రపంచ క్రికెట్లో అగ్రశ్రేణి జట్లలో ఒకటిగా కొనసాగుతున్న టీమిండియాకు ఇక చిరకాల ప్రత్యర్థి ఎవరు అంటే పొరుగును ఉన్న పాకిస్తాన్ జట్టు పేరును చెబుతూ ఉంటారు క్రికెట్ విశ్లేషకులు. ఈ రెండు జట్ల మధ్య ఎప్పుడు మ్యాచ్ జరిగిన కూడా అదే వరల్డ్ క్రికెట్లోనే హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. అయితే పాకిస్తాన్ తర్వాత ఇలా ఇండియాకు చిరకాల ప్రత్యర్థిగా కొనసాగిన టీం ఏది అంటే ఆస్ట్రేలియా పేరు చెబుతూ ఉంటారు. ఎందుకంటే ఆస్ట్రేలియా కూడా వరల్డ్ లో స్ట్రాంగెస్ట్ టీం లో ఒకటిగా కొనసాగుతుంది. దీంతో టీమిండియా ఆస్ట్రేలియా మధ్య ఎప్పుడు ఏ ఫార్మాట్లో పోరు జరిగిన అది ఎంతో ఆసక్తికరంగా మారిపోతూ ఉంటుంది అని చెప్పాలి. మరీ ముఖ్యంగా ఈ రెండు జట్ల మధ్య జరిగే బోర్డర్ గావాస్కర్ ట్రోఫీని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటాయో.. ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఈ సిరీస్ లో విజయాన్ని ఏకంగా వరల్డ్ కప్ ట్రోఫీ గెలిచినంత గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడం కూడా చూస్తూ ఉంటాం. అయితే గత కొన్ని నెలల నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టు పై చేయి సాధిస్తూ ఉంది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డ మీదే దెబ్బకొడుతూ ఉంది అని చెప్పాలి. అయితే ఈ ఏడాది నవంబర్లో మరోసారి ఈ ప్రతిష్టాత్మకమైన టోర్నీ జరగబోతుంది. ఈ ట్రోఫీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీతో పోరు కోసం ఎదురుచూస్తున్న అంటూ స్టార్క్ చెప్పుకొచ్చాడు. అతనితో పోరాటం ఎప్పుడు బాగుంటుంది అని చెప్పుకొచ్చాడు. మేమిద్దరం ఒకరితో ఒకరం. చాలా క్రికెట్ ఆడాము. మా పోరాటంలో మజాని ఎంజాయ్ చేస్తూ ఉంటాము. అతను నా బౌలింగ్లో రన్స్ చేశాడు. నేను అతన్ని అవుట్ చేశాను. ఇక ఈసారి పోరు ఎలా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న స్టార్క్ చెప్పుకొచ్చాడు.

# సినిమా న్యూస్



## చెప్పలేని అల్లరేదో..

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్యా అనిల్ కుమార్, వైవా రాఘవ ప్రముఖ పాత్రల్లో నటించిన 'నరుడి బ్రతుకు నటన' మూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, సుకుమార్ బొరెడ్డి, డా. సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. 'చెప్పలేని అల్లరేదో..' అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా, అనంతు ఆలపించారు. లోపెస్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. దీంతో సినిమాపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. ఈ చిత్రానికి రచయిత %-% ఎడిటర్ %-% దర్శకుడు: రిషికేశ్వర్ యోగి, కెమెరామెన్ : ఫహద్ అబ్దుల్ మజీద్, సంగీత దర్శకుడు : ఎన్‌వైఎక్స్ లోపెజ్.



## 'దేవర' టీమ్‌కి బిగ్ షాక్..

త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా పేరు సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్.. ఇక ఇప్పుడు సరికొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు అన్న విషయం తెలిసిందే. తారక్ ప్రధాన పాత్రలో నటించిన దేవర మూవీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈనెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అన్న విషయం తెలిసిందే. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్స్ లో బిజీబిజీగా ఉంది. కేవలం తెలుగులో మాత్రమే కాకుండా వివిధ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు. ఈ క్రమంలోనే అన్ని భాషల్లో కూడా మేకర్స్ ప్రస్తుతం వరుసగా ప్రమోషన్స్ చేస్తూ బిజీ బిజీగా ఉన్నారు అన్న విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే దేవర మూవీకి సంబంధించి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులు అందరిలో కూడా అంచనాలను పెంచేసింది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ లో దేవర సినిమా గురించి నటీనటులు చెబుతున్న ఇంట్రెస్టింగ్ విషయాలు అభిమానుల్లో మూవీపై ఆత్రుతను మరింత పెంచేస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు ఈ మూవీ గురించి ఒక న్యూస్ వైరల్ గా మారిపోయింది. దేవర టీం కి పోలీసులు బిగ్ షాక్ ఇచ్చారట. దేవర సినిమా టీం ఔట్ డోర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారట. ఇలాంటి ప్రమోషన్ చేస్తే సినిమాకు బాగా ప్లేస్ అవుతుందని భావించారట. కానీ ఇలా అవుట్ డోర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి పోలీసుల నుంచి అనుమతి రాలేదని సినీ వర్గాల నుంచి సమాచారం. జూనియర్ ఎన్టీఆర్కు ఉన్న పాపులారిటీ దృశ్య పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చే అవకాశం ఉండడంతో భద్రత పరమైన సమస్యలు ఏర్పడతాయని పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారట.

## ట్రెడిషనల్ లుక్‌లో సంయుక్త..



మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్దతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు. తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది. ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ. మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్దతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు. తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది. ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఫాలోవర్లకు, అభిమానులకు, నెటిజన్లకు ఓనం శుభాకాంక్షలు తెలుపుతూ ఫోటోస్ చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలలో సంయుక్త లుక్ చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. భీమ్లా నాయక్ తో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త.. ఆ తర్వాత బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్స్ అందుకుని గోల్డెన్ బ్యూటీగా ట్యాగ్ సొంతం చేసుకుంది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు. చివరి సారిగా డెవిల్ చిత్రంలో కనిపించిన సంయుక్త.. ప్రస్తుతం నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. అలాగే హిందీలో మహారాజ్ఞి చిత్రంలో నటిస్తుంది. తన ల కోసం హైదరాబాద్ లో ఫ్లాట్ తీసుకుని ఇక్కడే సెటిల్ అయ్యిందట. మొదట్లో యాక్టింగ్ తన కెరీర్ అనుకోలేదని అవకాశం రాగానే.. అలాంటి ఛాన్సులు అరుదుగా వస్తుంటాయని.. ఒప్పుకో అంటూ తన తల్లి చెప్పారని.. దీంతో తన ఫస్ట్ మూవీకి ఓకే చెప్పినట్లు గుర్తుచేసుకుంది.



## నవ్వించే సత్యం.. సుందరం

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న చిత్రం 'సత్యం సుందరం'. '96' ఫేమ్ సి. ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్ స్వామిల ప్రపంచాలను పరిచయం చేసింది. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా ఉంది. వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టయిల్‌లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్ స్వామి రిజర్వ్డ్, అర్బన్ పర్సనాలిటీగా కనిపించారు. '96'లో డ్రామాని డీల్ చేయడంలో తన సత్తా చాటిన దర్శకుడు ప్రేమ్ కుమార్ లీడ్ రోల్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. కార్తీ, అరవింద్ స్వామి డిఫరెంట్ రోల్స్‌లో మ్యాజిక్ క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో శ్రీ దివ్య, స్వాతి కొండే, దేవదర్శిని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మహేంద్రన్ జయరాజు కెమెరా పనితనం అద్భుతంగా ఉంది. గోవింద్ వసంత బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 28న ఈ సినిమా విడుదల కానుంది. 'వైవిధ్యమైన సినిమాలకు, పాత్రలకు అరవింద్‌స్వామి, కార్తీ పెట్టింది పేరు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సి.ప్రేమ్ కుమార్, నిర్మాతలు: సూర్య, కార్తీ, సంగీతం: గోవింద్ వసంత, డీవోపీ: మహేందిరన్ జయరాజు, ఎడిటర్: ఆర్ గోవింద్‌రాజ్.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in